COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,
తేది : 03 జూన్, 2022,

# బ్రాండిక్స్ ప్రమాదంపై ఉన్నత స్థాయి దర్యాప్తు జరపాలి

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎస్ఇజెడ్‌లోని బ్రాండిక్స్ కంపెనీలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన తీవ్ర ప్రమాదంపై ఉన్నత స్థాయిలో విచారణ జరిపించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. అస్వస్థకు గురైనవారికి మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలి. రాష్ట్రంలో ఇలాంటి ప్రమాదాలు పదే పదే జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ఈ పరిశ్రమలను నిరంతరం పర్యవేక్షణ చేస్తూ భారీ పరిశ్రమల్లో భద్రతను పెంపొందించాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది.

ఈ ప్రమాదంలో సుమారు 100 మంది మహిళలు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. వీరిని అనకాపల్లిలోని ప్రభుత్వ ఎన్‌టిఆర్ వైద్యశాల మరియు ప్రైవేట్ హాస్పటల్స్‌కు తరలించారు. ప్రస్తుతం వీరంతా చికిత్స పొందుతున్నారు. డ్యూటీలో ఉండగా వాంతులు, గొంతుమంట, తీవ్రమైన దగ్గుతో పరిగెత్తుకొని కంపెనీ బయటకు వచ్చారు. అనేక మంది అపస్మారకస్థితిలోకి వెళ్ళారు. సుమారు 2వేల మంది మహిళలు డ్యూటీలో వున్నారు.

ప్రక్క కంపెనీలోని అమ్మోనియా వల్ల అపస్మారకస్థితిలోకి వెళ్ళారని బ్రాండిక్స్ యాజమాన్యం తెలియజేసింది. కాని ప్రక్క కంపెనీలో అమ్మోనియా వాడకం జరగలేదని ఫ్యాక్టరీ అధికారులు నిర్ధారించారు. బ్రాండిక్స్ కంపెనీలోనే ఫుడ్ పాయిజన్ లేదా మరేదైనా కారణమై వుండవచ్చని అధికారులు తెలిపారు. ఉన్నతస్థాయి విచారణ జరిపి వాస్తవాలు వెల్లడించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

(వి.శ్రీనివాసరావు)
రాష్ట్ర కార్యదర్శి